# పేపర్ ప్రణాళికలు..ఈ-రూపీ విధానం




1. తక్కువ వస్తురాశిని హెచ్చు ద్రవ్యరాశి తరమడమే ద్రవ్యోల్బణం అని నిర్వచించినది ఎవరు?
   1) డాల్టన్ 2) హట్రే
   3) శామ్యూల్ సన్ డి) షాపిరో
   **జవాబు :ఎ**

**వివరణ :** సాధారణంగా ధరల పెరుగుదలను ద్రవ్యోల్బణం అంటారు. ద్రవ్యోల్బణం అంటే పెరుగుతున్న ధరలే కాని హెచ్చు ధరలు కాదు.

- ధరలు నిదానంగా, నిరంతరంగా క్రమ క్రమంగా పెరుగుతున్న స్థితిని ద్రవ్యోల్బణం అంటారు.
- ద్రవ్యోల్బణాన్ని ఆర్థిక వేత్తలు వివిధ రకాలుగా నిర్వచించారు.
- 'వస్తుసేవలను కొనుగోలు చేయడానికి ఉపయోగపడే ద్రవ్యం, లభ్యమయ్యే వస్తువుల కంటే ఎక్కువగా పెరగడమే ద్రవ్యోల్బణం' -ఇర్వింగ్ ఫిషర్
- సాధారణ ధరల స్థాయిలోని పెరుగుదలను ద్రవ్యోల్బణం – శామ్యూల్‌సన్
- నిలకడగా నిరంతరంగా ధరలస్థాయిలోని పెరుగుదలే ద్రవ్యోల్బణం' – షాపిరో
- అధిక కరెన్సీ నోట్లను జారీ చేయడమే ద్రవ్యోల్బణం –హట్రే
- 'వాస్తవిక ఆదాయ పెరుగుదల కంటే ద్రవ్య ఆదాయాలు ఎక్కువగా పెరగడమే ద్రవ్యోల్బణం' – హట్రే
- వాస్తవిక ఆదాయ పెరుగుదల కన్న ద్రవ్య ఆదాయాలు ఎక్కువగా పెరగడమే ద్రవ్యోల్బణం – ఏసీ పిగూ
- ధరలు పెరుగుతున్న స్థితి అంటే ద్రవ్యం విలువ తగ్గుతున్న స్థితిని ద్రవ్యోల్బణం' – క్రౌథర్
- ఆర్థిక వ్యవస్థలో వ్యాపార వ్యవహారాలు తక్కువగాను, ద్రవ్యం ఎక్కువగా ఉన్న పరిస్థితియే ద్రవ్యోల్బణం' – ఆచార్య కెమ్మెరర్
- పై నిర్వచనాల ఆదారంగా చూస్తే ఆర్థిక వ్యవస్థలో ద్రవ్యరాశి ఎక్కువగాను వస్తుసేవల ఉత్పత్తి తక్కువగాను ఉందని, అపుడు ధరల పెరుగుదల/ ద్రవ్యోల్బణం ఏర్పడుతుంది.

2. **ఈ- రూపీ(e-Rupi) ని ఎప్పుడు ప్రారంభించారు?**
   ఎ) 2020, ఆగస్టు 15 బి) 2021, ఆగస్టు 2
   సి) 2022, ఆగస్టు 15
   డి) 2021, ఆగస్టు 15 **జవాబు : బి**

- ఈ రూపీ విధానాన్ని నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పీసీఐ) డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ (డీఎఫ్ఎస్) నేషనల్ హెల్త్ అథారిటీ (ఎన్‌హెచ్‌ఏ) ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వశాఖ, భాగస్వామ్య బ్యాంకులతో కలిసి వినూత్న డిజిటల్ పరిష్కారాన్ని ప్రారంభించింది.
- ఈ-రూపీ విధానాన్ని భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీ 2021 ఆగస్టు 2న ప్రారంభించారు.
- ఈ-రూపీని ఎన్‌పీసీఐ సంస్థ నిర్వహిస్తుంది.

**ఈ-రూపీ లక్షణాలు :**

- ఈ- రూపీ అనేది డిజిటల్ చెల్లింపుల కోసం ఉపయోగించే ఒక ఈ-వోచర్ విధానం.
- ఈ రూపీ అనేది మొబైల్‌ఫోన్ యాప్స్, ఇంటర్‌నెట్ కార్డ్ మొదలైనవి లేకుండానే చెల్లింపులు చేయవచ్చు.
- ఈ-వోచర్ పొందిన లబ్ధిదారుడు ఉద్దేశించిన అవసరం కోసం గుర్తించిన విక్రయదారుల వద్ద తాను పొందిన ఎస్ఎంఎస్ లేదా క్యూఆర్ కోడ్‌ను ఉపయోగించి చెల్లింపులు చేయవచ్చు ఈ-రూపీ అనేది డిజిటల్ కరెన్సీ కాదు, క్రిప్టో కరెన్సీ కాదు.
- ఈ- రూపీ నగదురహిత, కాంటాక్ట్ లెస్, పర్సన్ స్పెసిఫిక్, పర్పస్ స్పెసిఫిక్ డిజిటల్ చెల్లింపులు.
- ఈ-రూపీ విధానం / సౌకర్యం అనుమతించిన బ్యాంకులు.
  1) ఎస్‌బీఐ 2) హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్
  3) యాక్సిస్ బ్యాంక్
  4) పంజాబ్ నేషనల్ బ్యాంక్
  5) బ్యాంక్ ఆఫ్ బరోడా
  6) కెనరా బ్యాంక్ 7) ఇండస్ ఇండ్ బ్యాంక్
  8) ఐసీఐసీఐ బ్యాంక్
  9) ఇండియన్ బ్యాంక్
  10) కొటక్ బ్యాంక్ 11) ఎస్‌బీఐ
  12) యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

3. **పేపర్ ప్రణాళిక అని వేటిని పిలుస్తారు?**
   ఎ) స్వాతంత్ర్యానికి పూర్వం రూపొందించిన ప్రణాళికలు
   బి) స్వాతంత్ర్యం తర్వాత రూపొందించిన ప్రణాళికలు
   సి) వార్షిక ప్రణాళికలు
   డి) నిరంతర ప్రణాళికలు **జవాబు :ఎ**

**వివరణ :** స్వాతంత్ర్యానికి పూర్వం రూపొందించిన ప్రణాళికలను పేపర్ ప్లాన్స్ అంటారు. బ్రిటిష్ పాలనా కాలంలో భారత ఆర్థిక వ్యవస్థ పురోభివృద్ధికి ఎటువంటి కృషి జరగలేదు. అప్పుడు మన దేశ ఆర్థిక వ్యవస్థ పురోభివృద్ధికి ఎటువంటి ప్రణాళికలు రూపొందించి అమలు చేయాలని దేశ ఆర్థిక మేధావులు వివిధ రకాల ప్రణాళికలను రూపొందించారు. ఉదా: మోక్షగుండం విశ్వేశ్వరయ్య. విశ్వేశ్వర ప్రణాళికను, బాంబేకు చెందిన 8 మంది పారిశ్రామికవేత్తలు బాంబే ప్రణాళికను ఎం.ఎన్. రాయ్ ప్రజా ప్రణాళికను, ఎస్.ఎన్ అగర్వాల్ గాంధేయ ప్రణాళికను రూపొందించారు.

- ఈ ప్రణాళికలు కాగితాలకే పరిమితమైనవే కానీ వీటిని ప్రభుత్వం అమలు చేయలేదు. కారణం అప్పటికి భారతదేశం పరాయిపాలన/ బ్రిటీష్ పాలన కింద ఉండటమే.

4. **భారతదేశంలో స్వాతంత్ర్యం తర్వాత రూపొందించిన ప్రణాళిక ఏది?**
   ఎ) బాంబే ప్రణాళిక
   బి) గాంధేయ ప్రణాళిక
   సి) సర్వోదయ ప్రణాళిక
   డి) వ్యవసాయ ప్రణాళిక **జవాబు :సి**

**వివరణ:** భారత దేశం స్వాతంత్ర్యం పొందిన తర్వాత 1950 జనవరి 1న జయప్రకాశ్ నారాయణ సర్వోదయ ప్రణాళికను ఆచార్య వినోబాభావే సర్వోదయ ఆలోచన, గాంధేయ ప్రణాళిక నుంచి ప్రేరణ పొంది రూపొందించారు.

- సర్వోదయ ప్రణాళికలో వ్యవసాయం, చిన్న తరహా కుటీర పరిశ్రమలకు ప్రాధాన్యం ఇచ్చింది.
- ఇది భూసంస్కరణలు, వికేంద్రీకృత భాగస్వామ్య ప్రణాళికతో పాటు విదేశీ సాంకేతికతల నుంచి స్వేచ్ఛను కూడా నొక్కి చెప్పింది.
- సర్వోదయ ప్రణాళిక అనేది భారతదేశంలోని సామాజిక, ఆర్థిక తత్వశాస్త్రం ఇది అందరి సంక్షేమాన్ని నొక్కి చెప్పింది.
- సర్వోదయ అనే పదానికి సార్వత్రిక ఉద్ధరణ లేదా అందరి పురోగతి అని అర్థం.

5. **తలసరి ఆదాయం అంటే ఏమిటి?**
   ఎ) జనాభాలో తలా ఒక్కంటికి వచ్చే ఆదాయం
   బి) ఒక దేశంలో ఒక సంవత్సరంలో వ్యక్తికి లభించే ఆదాయం
   సి) జాతీయాదాయాన్ని దేశ జనాభాతో భాగిస్తే వచ్చే ఆదాయం
   డి) పైవన్నీ **జవాబు :డి**

**వివరణ:** జాతీయాదాయాన్ని దేశ జనాభాతో భాగిస్తే వచ్చే ఆదాయాన్ని తలసరి ఆదాయం అంటారు.

- ఒక దేశంలో ఒక సంవత్సర కాలంలో వ్యక్తికి లభించే సగటు ఆదాయాన్ని తలసరి ఆదాయం అంటారు.
- జనాభాలో తలా ఒక్కంటికి వచ్చే ఆదాయాన్ని తలసరి ఆదాయం అంటారు.
- ఒక నిర్దిష్ట సంవత్సరంలో ఒక వ్యక్తికి నిర్ణీత ప్రాంతంలో (ప్రాంతం, నగరం, దేశం) సంపాదించిన సగటు ఆదాయాన్ని తలసరి ఆదాయం అంటారు.
- తలసరి ఆదాయం = జాతీయాదాయం / దేశ జనాభా PCI = NI /P
- తలసరి ఆదాయం దేశ ప్రజల సగటు జీవన ప్రమాణ స్థాయిని సూచిస్తుంది.
- జనాభా ఎక్కువగా ఉంటే తలసరి ఆదాయం తక్కువగా ఉంటుంది.
- జనాభా తక్కువగా ఉంటే తలసరి ఆదాయం ఎక్కువగా ఉంటుంది.
- జనాభాకు తలసరి ఆదాయానికి మధ్య విలోమ సంబంధం ఉంటుంది.
- సాధారణంగా యూఎస్ డాలర్ లేదా యూరో వంటి అంతర్జాతీయ కరెన్సీ పరంగా వ్యక్తీకరించబడుతుంది.
- ప్రస్తుతం (2023, ఆగస్టు 23) భారతదేశ తలసరి నికర జాతీయాదాయం రూ. 1,70,000
- ప్రస్తుతం (2023, నవంబర్ 1) తెలంగాణలో తలసరి ఆదాయం రూ. 3,12,000

6. **భారత ప్రభుత్వం ఏర్పాటు చేసిన మొదటి పారిశ్రామిక విత్త సంస్థ ఏది?**
   ఎ) ఐడీబీఐ బి) ఐఎఫ్‌సీఐ
   సి) ఐఐబీఐ డి) ఐసీఐసీఐ
   **జవాబు :బి**

**వివరణ:** పరిశ్రమలు తమ కార్యకలాపాలను నిర్వహించడానికి అవసరమైన విత్తాన్ని అందించే సంస్థలను పారిశ్రామిక విత్త సంస్థలు అంటారు.

- ఈ పారిశ్రామిక విత్త సంస్థలు అటు జాతీయ స్థాయిలో, ఇటు రాష్ట్ర స్థాయిలో ఉంటాయి.
- జాతీయస్థాయిలో అఖిల భారత అభివృద్ధి బ్యాంకులో పరిశ్రమలకు కావలసిన విత్త సహాయాన్ని అందించే సంస్థల్లో ఐఎఫ్‌సీఐ ఒకటి ముఖ్యమైనది మొదటిది. అంటే భారత ప్రభుత్వం ఏర్పాటు చేసిన మొట్ట మొదటి పారిశ్రామిక విత్త సంస్థ ఐఎఫ్‌సీఐ
- ఐఎఫ్‌సీఐ – ఇండస్ట్రియల్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా భారత పారిశ్రామిక విత్త సంస్థ
- ఆర్‌బీఐ – ఎంక్వయిరీ కమిటీ సిఫారసు ఆధారంగా భారత పారిశ్రామిక విత్త సంస్థను (ఐఎఫ్‌సీఐ) 1948 జూలైలో భారత ప్రభుత్వం పార్లమెంట్ ఒక ప్రత్యేక చట్టం ద్వారా ఏర్పాటు చేశారు.
- ఐఎఫ్‌సీఐ ప్రధాన కార్యాలయం న్యూఢిల్లీలో ఉంది.
- ఐఎఫ్‌సీఐ కొత్త ప్రాజెక్టుల ఏర్పాటు, విస్తరణ ఆధునికీకరణకు అవసరమైన మధ్యకాలిక, దీర్ఘకాలిక పరపతిని సమకూర్చాలనే లక్ష్యంతో ఏర్పడింది.
- ఐఎఫ్‌సీఐని 1993 జూలై 1 నుంచి పబ్లిక్ లిమిటెడ్ కంపెనీగా మార్చారు. అప్పటి నుంచి దీన్ని ఐఎఫ్‌సీఐ లిమిటెడ్‌గా పిలుస్తున్నారు.
- ఐఎఫ్‌సీఐలో ఐడీబీఐ, సహకార బ్యాంకులు, ఎల్ఐసీ, వాణిజ్య బ్యాంకులు వాటాలను కలిగి ఉన్నాయి.
- ఐఎఫ్‌సీఐ ప్రస్తుతం బీఎస్ఈ, ఎన్ఎస్ఈలో జాబితా చేసిన సంస్థ
- ఐఎఫ్‌సీఐకి అనుబంధ సంస్థలు ఒక సహచర (అసోసియేట్) సంస్థ ఉన్నాయి.
  ఎ) ఐఎఫ్‌సీఐ ఫైనాన్షియల్ సర్వీస్ లిమిటెడ్
  బి) ఐఎఫ్‌సీఐ వెంచర్ క్యాపిటల్ ఫండ్స్ లిమిటెడ్
  సి) ఐఎఫ్‌సీఐ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ లిమిటెడ్
  డి) ఐఎఫ్‌సీఐ ఫ్యాక్టర్స్ లిమిటెడ్
  ఇ) MPVON లిమిటెడ్
  ఎఫ్) స్టాక్ హోల్డింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్
- ఇవే కాకుండా ఐఎఫ్‌సీఐ కి 7 స్టెప్ డౌన్(Step down) అనుబంధ సంస్థలు కూడా ఉన్నాయి.

7. **అదృశ్య హస్తం అంటే?**
   ఎ) మార్కెట్ శక్తులు
   బి) సప్లయ్ డిమాండ్‌లు
   సి) ధరల యంత్రాంగం డి) పైవన్నీ
   **జవాబు :డి**

**వివరణ :** అదృశ్యహస్తం అనే భావనను అర్థశాస్త్ర పితామహుడు అయిన ఆడమ్‌స్మిత్ 1758లో రాసిన 'థియరీ ఆఫ్ మోరల్ సెంటి మెంట్స్', 1776లో ప్రచురించిన 'దేశాల సంపద స్వభావం కారణాల పరిశోధన' గ్రంథంలో ఈ భావనను పరిచయం చేశారు.

- ఆర్థిక వ్యవస్థను అదృశ్య హస్తం నడిపిస్తుందని ఆడమ్‌స్మిత్ పేర్కొన్నాడు. ఇది వ్యక్తులు తమ స్వప్రయోజనాల కోసం ఉద్దేశించని గొప్ప సామాజిక ప్రయోజనాలను, ప్రజాప్రయోజనాన్ని వివరిస్తుంది.
- అదృశ్య హస్తం అంటే మార్కెట్ శక్తులు అంటే సప్లయ్, డిమాండ్‌లు దీన్నే ధరల యంత్రాంగం అని కూడా అంటారు.
- వస్తువుల సప్లయ్, డిమాండ్ కంటే తక్కువగా ఉంటే ధరలు పెరిగి లాభాలు పెరిగి, పెట్టుబడి పెరిగి ఉత్పత్తి సప్లయ్ పెరుగుతాయి.
- ఒక వేళ వస్తువుల సప్లయ్ డిమాండ్ కంటే ఎక్కువగా ఉంటే ధరలు లాభాలు తగ్గి, పెట్టుబడి తగ్గి ఉత్పత్తి సప్లయ్ తగ్గుతుంది. కాబట్టి మార్కెట్ శక్తులైన డిమాండ్, సప్లయ్‌లు ఆర్థిక వ్యవస్థను నడిపించడాన్ని అదృశ్యహస్తం అంటారు.

8. **జీఎస్టీ దినోత్సవం ఏరోజున జరుపుతారు?**
   ఎ) జూన్ 1 బి) జూలై 1
   సి) మార్చి 31 డి) ఏప్రిల్ 1
   **జవాబు :బి**

**వివరణ:** ఏకీకృత వస్తుసేవల పన్ను (జీఎస్టీ – గూడ్స్ అండ్ సర్వీస్ ట్యాక్స్) అన్ని వస్తుసేవలపై దేశమంతటా ఒకేలా విధించే పరోక్ష పన్నులే జీఎస్టీ లేదా ఏకీకృత వస్తుసేవల పన్ను అంటారు.

- జీఎస్టీని రూపొందించినది అసిమ్‌దాస్ గుప్తా (పశ్చిమబెంగాల్). ఒకే దేశం, ఒకే పన్ను భావనతో దేశంలోను, రాష్ట్రంలోను పరోక్ష పన్నుల విధానాన్ని సరళీకృతం చేయడం, పన్ను మీద పన్ను విధించకుండా నిర్వహణ వ్యయం తగ్గించి ప్రభుత్వానికి పన్నుల ద్వారా వచ్చే రాబడి పెంచడం జీఎస్టీ ముఖ్య ఉద్దేశం.
- జీఎస్టీ పన్ను రేట్లను జీఎస్టీ కౌన్సిల్ నిర్ణయిస్తుంది.
- కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి జీఎస్టీ నెట్‌వర్క్ పేరిట ఆన్‌లైన్ నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేశాయి.
- భారతదేశంలో 2017 జూలై 1 నుంచి జీఎస్టీ అమల్లోకి వచ్చింది. కొత్తపన్ను విధానం జీఎస్టీ అమల్లోకి వచ్చిన జూలై 1వ తేదీని జీఎస్టీ దినోత్సవంగా వ్యవహరించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది.

9. **ప్రపంచ బ్యాంకు అని దేన్ని పిలుస్తారు?**
   1) ఐఎంఎఫ్ 2) ఐబీఆర్‌డీ
   సి) ఎస్‌డీఆర్ 4) ఐడీఏ **జవాబు : బి**

**వివరణ:**

- అంతర్జాతీయ పునర్నిర్మాణ అభివృద్ధి బ్యాంకు (ఐబీఆర్‌డీ– ఇంటర్నేషనల్ బ్యాంక్ ఫర్ రీ కన స్ట్రక్షన్ అండ్ డెవలప్‌మెంట్) 1944 జూలైలో బెట్టన్ ఉడ్స్‌లో జరిగిన సమావేశంలో ఐఎంఎఫ్. ఐబీఆర్‌డీ స్థాపన నిర్ణయం జరిగింది. కాబట్టి ఈ రెండింటిని బెట్టన్ ఉడ్స్ కవలలు అంటారు.
- రెండు ప్రపంచ యుద్ధాల కారణంగా నష్టపోయిన ప్రపంచ దేశాల పునర్నిర్మాణం, అభివృద్ధి కోసం ఐబీఆర్‌డీ స్థాపించారు.
- ఐబీఆర్‌డీని 1945, డిసెంబర్‌లో స్థాపించినప్పటికీ 1946, జూన్ నుంచి పనిచేయడం ప్రారంభించింది.
- ఐబీఆర్‌డీనే ప్రపంచ బ్యాంకు (వరల్డ్ బ్యాంక్) అని కూడా పిలుస్తారు.
- ఐబీఆర్‌డీ ప్రధాన కార్యాలయం అమెరికాలోని వాషింగ్టన్ డీసీలో ఉంది.
- ఐఎంఎఫ్ సభ్యదేశాలే ఐబీఆర్‌డీ సభ్యదేశాలుగా ఉంటాయి.
- ప్రస్తుతం ఐఎంఎఫ్/ఐబీఆర్‌డీ సభ్యదేశాలు – 189.
- ప్రపంచబ్యాంకును ఒక అధ్యక్షుడు, 25 మంది ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు, 29 మంది వైస్‌ప్రెసిడెంట్లు కలిసి నిర్వహిస్తున్నారు.
- ప్రస్తుతం ఐబీఆర్‌డీ/ ప్రపంచ బ్యాంకు అధ్యక్షులుగా అజయ్ బంగా ఉన్నారు.
- ఈ ఐబీఆర్‌డీ తనకు అనుబంధంగా నాలుగు సంస్థలను ఐడీఏ, ఐఎఫ్‌సీ, ఎంఐజీఏ, ఐసీఎస్ఐడీలను స్థాపించింది. ఈ అనుబంధ సంస్థలను కలిపి వరల్డ్ బ్యాంక్ గ్రూప్ అని పిలుస్తారు.

పానుగంటి కేశవ రెడ్డి
రచయిత
వైష్ణవి పబ్లికేషన్స్
గోదావరిఖని
9949562008



విద్య, ఉద్యోగ సమాచారం

**సీఎంఎస్ఎస్‌లో...**

న్యూఢిల్లీలోని సెంట్రల్ మెడికల్ సర్వీసెస్ సొసైటీ (సీఎంఎస్ఎస్)లో కింది ఖాళీల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- మొత్తం ఖాళీలు: 15
- పోస్టులు: ఏజీఎం, మేనేజర్, ఆఫీస్ అసిస్టెంట్, వేర్‌హౌస్ మేనేజర్
- దరఖాస్తు: వెబ్‌సైట్‌లో
- చివరితేదీ: మే 20
- వెబ్‌సైట్: www.cmss.gov.in

**ఇర్కాన్‌లో..**

ఇర్కాన్ ఇంటర్నేషనల్ లిమిటెడ్‌లో కింది ఖాళీల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- మొత్తం ఖాళీలు: 6
- పోస్టులు: అసిస్టెంట్ మేనేజర్/ హెచ్‌ఆర్ఎం
- దరఖాస్తు: ఆఫ్‌లైన్‌లో
- చివరితేదీ: మే 10
- వెబ్‌సైట్: www.ircon.org

**పీహెచ్‌డీ ప్రవేశాలు**

తిరువనంతపురంలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ స్పేస్ సైన్స్ అండ్ టెక్నాలజీ (ఐఐఎస్‌టీ)లో కింది ప్రోగ్రామ్‌లో ప్రవేశానికి ప్రకటన విడుదలైంది.

- ప్రోగ్రామ్: పీహెచ్‌డీ
- విభాగాలు: ఏరోస్పేస్ ఇంజినీరింగ్, ఏవియానిక్స్, కెమిస్ట్రీ, మ్యాథ్స్, ఫిజిక్స్ తదితరాలు
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: మే 7
- వెబ్‌సైట్: https://www.iist.ac.in

**ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్**

పోటీ పరీక్షల ప్రత్యేకం

- పరీక్షల ప్రత్యేకం, గ్రూప్స్ : జాగ్రఫీ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

# అత్యధిక స్థానిక కాల మండలాలు కలిగిన దేశం?



### భూ విజ్ఞాన చరిత్ర

1. **కింది వాటిలో ఆర్యన్ యుగంలో ఏర్పడిన ప్రధాన నిర్మితులను గుర్తించండి.**
   1) హిమాలయ నిర్మితి
   2) సముద్ర నిక్షేపాలు – అవక్షేపాలు
   3) టెర్షరీ (Tertiary) తీర ప్రాంత నిక్షేపాలు
   4) దిగువ గోండ్వానా బొగ్గు నిక్షేపాలు
   ఎ) 1, 2, 3, 4 బి) 1, 2, 3
   సి) 4 డి) 2, 3, 4
2. **కింది యుగాలను కాలక్రమంలో అమర్చండి.**
   1) ప్లియోసిన్ 2) జురాసిక్
   3) కార్బోనిఫెరస్ 4) ఆర్డోవిషియన్
   ఎ) 2, 3, 4, 1 బి) 1, 2, 3, 4
   సి) 4, 3, 2, 1 డి) 2, 1, 3, 4
3. **కింది మహాయుగాలను కాలక్రమంలో అమర్చండి.**
   1. మీసోజోయిక్
   2. పేలియోజోయిక్
   3. టెర్షరి 4. ప్రికేంబ్రియన్
   ఎ. 3, 1, 2, 4 బి. 3, 2, 1, 4
   సి. 2, 1, 3, 4 డి. 4, 3, 2,1
4. **జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా భూ విజ్ఞాన మహాయుగాలను 4 గ్రూపులుగా పేర్కొంది. వాటిని కాలక్రమంలో గుర్తించండి.**
   1. ఆర్యన్ 2. ద్రవిడియన్
   3. పురాణా 4. ఆర్కియన్
   ఎ) 4, 3, 2, 1 బి) 1, 2, 3, 4
   సి) 1, 2, 4, 3 డి) 4, 2, 3, 1
5. **కింది వాటిలో అతి పురాతన నిర్మితిని గుర్తించండి.**
   ఎ) ఆరావళి
   బి) గోండ్వానా బొగ్గు నిక్షేపాలు
   సి) హిమాలయ నిర్మితి
   డి) గంగా మైదానాల ఏర్పాటు
6. **గోండ్వానా భూభాగంలో చీలికలు, హిమాలయాలు ఏర్పాటు కింది వాటిలో ఏ మహాయుగంలో సంభవించిందో గుర్తించండి.**
   ఎ) మిసోజోయిక్ బి) ప్రికేంబ్రియన్
   సి) పేలియోజోయిక్ డి) సెనోజోయిక్
7. **కింది వాటిలో సరిగా జత చేయని వాటిని గుర్తించండి.**
   1. మిసోజోయిక్ మహాయుగం – 66–245 మి. సంవత్సరాలు
   2. పురాజీవ మహాయుగం – 245 – 570 మి. సంవత్సరాలు
   3. సినోజోయిక్ మహాయుగం –570 మి. సంవత్సరాల కంటే ఎక్కువ
   4. ప్రికేంబ్రియన్ మహాయుగం – 66 మి. సంవత్సరాల నుంచి నేటి వరకు
   ఎ) 1, 2, 3 బి) 2, 3, 4
   సి) 3, 4 డి)1, 3, 4
8. **గోండ్వానా సిస్టంకి సంబంధించి సరికాని వాక్యాలను గుర్తించండి.**
   1. ఇవి ఎగువ కార్బోనిఫెరస్ యుగంలో ఏర్పడ్డాయి
   2. వృక్షాలు, జంతువులు అవక్షేపాలతో బొగ్గు నిక్షేపాలుగా మార్పుచెందాయి
   3. ప్రధానంగా దామోదర, మహానది, గోదావరి నదీలోయ ప్రాంతంలో విస్తరించి ఉన్నాయి
   ఎ) 2, 3 బి) 1, 2, 3
   సి) 1, 2 డి) 1

| జవాబులు | | |
|---|---|---|
| 1. బి | 2. బి | 3. డి |
| 4. ఎ | 5. ఎ | 6. సి |
| 7. సి | 8. డి | |

### భారతదేశ ఉనికి - పరిమాణం

1. **భారతదేశంలోని ఏ నది వ్యవస్థ కర్కటక రేఖని రెండుసార్లు దాటుతుంది.**
   ఎ) సబర్మతి బి) హుగ్లీ
   సి) దామోదర డి) మహి
2. **కింది వాటిలో కర్కటక రేఖ ప్రయాణించని రాష్ట్రాలను గుర్తించండి.**
   1. బీహార్ 2. గుజరాత్
   3. త్రిపుర 4. మణిపూర్
   5. రాజస్థాన్
   ఎ) 2, 3, 5 బి) 1, 2, 3, 4, 5
   సి) 1, 4 డి) 1, 4, 5
3. **కింది వాటిలో కర్కటక రేఖకు సంబంధించి సరైన అంశాలను గుర్తించండి.**
   1. కర్కటక రేఖ భారతదేశంలో 7 రాష్ట్రాల నుంచి ప్రయాణిస్తుంది
   2. కర్కటక రేఖ మధ్యప్రదేశ్‌లో ఎక్కువ దూరం ప్రయాణిస్తుంది
   3. కర్కటక రేఖ అతి తక్కువ దూరం రాజస్థాన్‌లో ప్రయాణిస్తుంది
   ఎ) 1, 2, 3 బి) 2, 3
   సి) 1, 3 డి) 1, 2
4. **కింది వాటిలో కర్కటక రేఖకు సమీపంలో ఉన్న నగరాలను గుర్తించండి.**
   1. గాంధీనగర్ 2. అగర్తల
   3. ఉజ్జయిని 4. ఇక్బాల్
   5. లక్నో 6. కోల్‌కతా
   ఎ) 1, 2, 3, 4, 6 బి) 1, 2, 3, 5, 6
   సి) 2, 3, 4, 5, 6 డి) 1, 3, 4, 5, 6
5. **కింది వాటిలో కర్కటక రేఖను ఖండిస్తూ ప్రవహించే నదులను గుర్తించండి.**
   1. కెన్ 2. బెట్వా
   3. హుగ్లీ 4. దామోదర
   5. నర్మద 6. తపతి
   ఎ) 1, 2, 3, 4, 5, 6
   బి) 1, 2, 3, 4
   సి) 1, 2, 3, 4, 6 డి) 1, 2, 4, 5
6. **కింది వాటిలో 82 1/2 డిగ్రీల తూర్పు రేఖాంశానికి సంబంధించి సరికాని అంశాన్ని గుర్తించండి.**
   1. 82 1/2 డిగ్రీల తూర్పు రేఖాంశాన్ని భారతదేశాన్ని నిలువుగా రెండు సగభాగాలుగా వేరు చేస్తుంది
   2. 82 1/2 డిగ్రీల తూర్పు రేఖాంశాన్ని భారతదేశ కాలప్రామాణిక రేఖగా గుర్తించారు
   3. 82 1/2 తూర్పు రేఖాంశం భారతదేశంలో 4 రాష్ట్రాల గుండా ప్రయాణిస్తుంది
   4. భౌగోళికంగా భారతదేశం మొత్తం 30 డిగ్రీలల్లో విస్తరించి ఉంది
   ఎ) 1, 2, 4 బి) 3
   సి) 1, 2 డి) 1, 3, 4
7. **కింది వాటిలో 82 1/2 డిగ్రీల తూర్పు రేఖాంశానికి సమీపంలో ఉన్న నగరాలను గుర్తించండి.**
   1) అలహాబాద్ 2) కోరాపుట్
   3) జబల్‌పూర్ 4) రాయపూర్
   5) చెన్నై
   ఎ) 1, 2, 3, 4, 5 బి) 1, 2, 3, 5
   సి) 1, 2, 3, 4 డి) 1, 2
8. **82 1/2 డిగ్రీల తూర్పు రేఖాంశం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రయాణించే ప్రాంతాలను గుర్తించండి.**
   1) కాకినాడ 2) యానాం
   3) శ్రీకాకుళం 4) రాజమండ్రి
   ఎ) 1 బి) 1, 2, 3, 4
   సి) 1, 3 డి) 1, 2
9. **కింది వాటిలో ఏ నగరం గుండా 82 1/2 డిగ్రీల తూర్పు రేఖాంశం ప్రయాణిస్తుంది?**
   ఎ) జబల్‌పూర్ బి) చెన్నై
   సి) రాజమండ్రి డి) లక్నో
10. **కింది వాటిలో సరైన వాక్యాన్ని గుర్తించండి.**
    1) భారత కాలమానం గ్రీనిచ్ కాలమానం కంటే 5 1/2 గంటలు ముందు ఉంటుంది
    2) గ్రీనిచ్ కాలమానం భారత కాలమానం కంటే 5 1/2 గంటలు ముందు ఉంటుంది
    3) వేద కాలంలో భారతదేశాన్ని ఆర్యవర్తనంగా పిలిచేవారు
    4) భారతదేశ ఉత్తర, దక్షిణ మధ్య దూరం 3214 కి.మీ.
    ఎ) 1, 3, 4 బి) 1, 2, 3, 4
    సి) 2, 3, 4 డి) 1, 3
11. **భారతదేశంలో అత్యధికంగా తీరప్రాంతం కలిగిన రాష్ట్రం ?**
    ఎ) ఆంధ్రప్రదేశ్ బి) కేరళ
    సి) గుజరాత్ డి) తమిళనాడు
12. **భారతదేశంలో ఒకే ఒక్క రాష్ట్రంతో సరిహద్దు కలిగిన రాష్ట్రాలు ఎన్ని ?**
    ఎ) 2 బి) 3 సి) 1 డి) 4
13. **కింది వాటిలో ఒకే రాష్ట్రంతో సరిహద్దు కలిగిన రాష్ట్రాలను గుర్తించండి.**
    1) సిక్కిం 2) మేఘాలయ
    3) త్రిపుర 4) మణిపూర్
    ఎ) 1, 2, 3 బి) 1, 2
    సి) 1 డి) 1, 3
14. **కింది రాష్ట్రాల్లో అత్యధిక సరిహద్దులు కలిగిన రాష్ట్రాన్ని గుర్తించండి.**
    ఎ) అసోం బి) పశ్చిమబెంగాల్
    సి) మధ్యప్రదేశ్ డి) ఉత్తరప్రదేశ్
15. **కింది వాటిలో ఉత్తరప్రదేశ్ రాష్ట్రంతో సరిహద్దు కలిగి లేని రాష్ట్రాన్ని గుర్తించండి.**
    ఎ) బీహార్ బి) హిమాచల్ ప్రదేశ్
    సి) ఛత్తీస్‌ఘర్ డి) పశ్చిమబెంగాల్
16. **కింది వాటిలో భారత కాలప్రామాణిక రేఖకు సంబంధించి సరికాని అంశాలను గుర్తించండి.**
    1) భారతదేశంలో ఐఎస్‌టీ (IST)ని నిర్వహించేది హైదరాబాద్‌లోని నేషనల్ ఫిజికల్ ల్యాబొరేటరీ
    2) భారతదేశంలో ISTని 1947, సెప్టెంబర్–1న ప్రవేశపెట్టారు
    3) నేషనల్ జియోలాజికల్ ల్యాబొరేటరీ భారతదేశంలో రెండు ప్రామాణిక కాలాలు ఉండాలని సూచించింది
    4) IST–1 = భారతదేశంలో గుజరాత్‌లోని రాణా ఆఫ్ కచ్ నుంచి బీహార్‌లోని కూచ్ ప్రాంతాల మధ్య విస్తరించి ఉంది
    5) IST –2 = కూచ్ బీహార్ నుంచి ఈశాన్య రాష్ట్రాల చివరి ప్రదేశం వరకు
    ఎ) 1, 3 బి) 1, 2, 3
    సి) 1, 3, 4 డి) 2, 3, 4, 5
17. **చాయ్ బగన్ అంటే?**
    ఎ) అసోం రాష్ట్రంలో తేయాకు తోటలో పనిచేసే కార్మికులు ఉపయోగించే స్థానిక కాలమానం
    బి) అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్రంలో ఈటానగర్‌లో కొండ ప్రాంత ప్రజలు స్థానిక కాలమానం
    సి) అసోం రాష్ట్రంలో ప్రధానంగా పండించే తేయాకు రకం
    డి) అసోం రాష్ట్రంలోని సంప్రదాయ పండుగ
18. **కింది వాటిలో అత్యధికంగా స్థానిక కాల మండలాలు కలిగిన దేశాన్ని గుర్తించండి.**
    ఎ) రష్యా బి) అమెరికా
    సి) ఫ్రాన్స్ డి) కెనడా
19. **భారతదేశంలో మధ్యాహ్నం 2 గంటలు అయితే గ్రీనిచ్ రేఖ దగ్గర సమయం ఎంత?**
    ఎ) ఉదయం 8.30 నిమిషాలు
    బి) సాయంత్రం 8.30 నిమిషాలు
    సి) సాయంత్రం 7.30 నిమిషాలు
    డి) ఉదయం 7.30 నిమిషాలు
20. **కింది వాటిలో సరికాని అంశాలను గుర్తించండి.**
    1) కాండ్లా, ఈటానగర్ మధ్య కాలవ్యవధి 2 1/2 గంటలుగా గుర్తించారు
    2) భారతదేశంలో సూర్యోదయం, సూర్యాస్తమయం ముందుగా ఈటానగర్‌లో జరుగుతుంది
    3) ప్రపంచవ్యాప్తంగా స్థానిక కాలమండలాలను 23గా విభజించారు
    4) గ్రీనిచ్ రేఖాంశానికి, భారత ప్రామాణిక కాలమాన భేదం 82 1/2 డిగ్రీలు
    ఎ) 2, 4 బి) 1, 2, 3
    సి) 1, 3 డి) 1, 2, 4
21. **భారతదేశంతో జల సరిహద్దులు పంచుకొంటున్న దేశాలు ఎన్ని?**
    ఎ) 4 బి) 5 సి) 7 డి) 6
22. **కింది ప్రధాన ఒప్పందాలు ప్రస్తుతానికి భారతదేశంలో అమలులో ఉన్న దేశాలతో జతపరచండి.**
    1) రాడ్‌క్లిఫ్ రేఖ ఒప్పందం ఎ) పాకిస్థాన్, బంగ్లాదేశ్
    2) డ్యూరాండ్ ఒప్పందం బి) పాకిస్థాన్
    3) మెక్‌మోహన్ రేఖ సి) పాకిస్థాన్, అఫ్గానిస్థాన్
    డి) అఫ్గానిస్థాన్
    ఇ) చైనా
    ఎ) 1–ఎ, 2–సి, 3–ఇ బి) 1–బి, 2–డి, 3–ఇ
    సి) 1–ఎ, 2–ఇ, 3–సి డి) 1–బి, 2–సి, 3–డి
23. **భారతదేశ ఈశాన్య రాష్ట్రాల్లో ఏ ప్రాంతాన్ని కోడిమెడ (చికెన్‌నెక్)గా పిలుస్తారు?**
    ఎ) సిల్‌గురి బి) చుంచిలోయ
    సి) డోక్లామ్ డి) పైవేవీ కాదు
24. **కింది వాటిలో భారతదేశానికి, బంగ్లాదేశ్‌కి వివాదాస్పద ప్రాంతాలను గుర్తించండి.**
    1) తీన్‌బీగా 2) న్యూమోర్ దీవులు
    3) తిఫాయిముఖ్ ప్రాజెక్ట్
    4) గంగా తీస్తా నదీ జలాలు
    5) సిల్‌గురి 6) కాలాపాని
    ఎ) 1, 2, 3, 4, 5, 6
    బి) 2, 3, 4, 5, 6
    సి) 1, 2, 3 డి) 1, 2, 3, 4, 5
25. **భారతదేశంతో అంతర్జాతీయ సరిహద్దులను అత్యధికంగా కలిగి ఉన్న మొదటి 4 దేశాలను గుర్తించండి.**
    1) బంగ్లాదేశ్ 2) చైనా
    3) పాకిస్థాన్ 4) నేపాల్
    ఎ) 1, 2, 3, 4 బి) 1, 3, 4, 2
    సి) 2, 1, 3, 4 డి) 2, 1, 4, 3
26. **భారతదేశం అత్యల్ప అంతర్జాతీయ సరిహద్దుని ఏ దేశంతో కలిగి ఉంది?**
    ఎ) భూటాన్ బి) మయన్మార్
    సి) బంగ్లాదేశ్ డి) అఫ్గానిస్థాన్
27. **భారతదేశంతో అత్యల్ప తీరప్రాంతం కలిగిన రాష్ట్రం/ కేంద్రపాలిత ప్రాంతాన్ని గుర్తించండి.**
    ఎ) గోవా బి)పాండిచ్చేరి
    సి) లక్షద్వీప్ డి) డామన్ డయ్యూ

| జవాబులు | | | |
|---|---|---|---|
| 1. డి | 2. సి | 3. బి | 4. ఎ |
| 5. బి | 6. బి | 7. సి | 8. డి |
| 9. ఎ | 10. ఎ | 11. సి | 12.ఎ |
| 13. బి | 14. డి | 15. డి | 16.ఎ |
| 17. ఎ | 18. సి | 19. ఎ | 20.సి |
| 21. డి | 22. ఎ | 23. ఎ | 24.డి |
| 25. ఎ | 26. డి | 27.డి | |

డా.మంతెన రవికుమార్
విషయనిపుణులు
ఆలూర్,నిజామాబాద్

